

# సరసము... విరసము

మంథా వెంకటరమణ రావు

వారిద్దరినీ చూడండి! ఎంత ఈడూ జోడుగా ఉన్నారో.

ఇది ఏమాత్రమూ అతిశయోక్తి కాదు –

అతడు దగ్గర దగ్గర ఆరడుగుల ఎత్తు. ఆమె అతడి భుజాలవరకూ ఉంది. అతడు అందగాడు. ఆరోగ్యవంతుడు. ఆమె అందగత్తె– జవ్వని. అతడి అందమంతా ఆహుషారులోనే ఉంది. ఆమె అందం ఆమెకళ్ళ సొత్తు. అతడు దగ్గర దగ్గర 30 ఏళ్లున్నవాడు. ఆమెవయసు చెప్పడం కష్టం. పొడుగు. అందుకుతగ్గ అంగసౌష్ఠవం అంచేత పాతిక వసంతాలు చూసిందనిపించవచ్చు. కాని ఆముఖంలో పాతికేళ్ళ అనుభవం అగపడదు. బొమ్మలతో ఆడుకునే పిల్లల ముఖాలలోని అమాయకత్వమే ఆమె ముఖంలో ఉంది. అతిసామాన్యంగా బట్టలు వేసుకుందనిపిస్తుంది. ఈకాలంలో సింపుల్ గావున్నట్లు అగుపించడం ఖర్చుతో కూడుకున్న పని అని ఒక ప్రఖ్యాత రచయిత కొండొకచోట వాక్రుచ్చాడు. లేగులాబీ రంగు నైలాన్‌చీర. మెడ అందాన్నంతా బయటపెడుతూ క్రీమ్‌రంగు సాటిన్ బ్లౌజు. మెడలో ఆభరణాలు లేవు. ఒక చేతికి ముద్దొచ్చే చిన్న గడియారం కాళ్ళకి సింపుల్ బాటా చెప్పులు.

అతడి ముఖంలోనూ కరకుదనపు ఛాయలు ఏకోశానా లేవు. నిగనిగలాడే ముఖం. బ్రిల్ క్రీమ్‌తో సాపుచేసి జిగేల్‌మంటున్న జుత్తు. ఎంతో ప్రయత్నంమీద తీర్చి దిద్దుకున్న కోరడాలాటి మీసకట్టు. వీటికి తగ్గట్టు టిప్‌టాప్ గా బట్టలు.

అతడొక ఉన్నతోద్యోగి. ఆమె వేరొక ఉన్నతోద్యోగస్థుని ముద్దుల కూతురు.

కావచ్చు! కాని వారిద్దరూ ఇప్పుడు దంపతులు. అతడామె ప్రియుడు. ఆమె అతడి ప్రేయసి. వారిద్దరూ చిన్ననాటి చెలికాండ్రు కారు. కనీసం ఒకేస్కూల్లో కాని కాలేజీలో కాని కలిసి చదువుకోనూ లేదు. ఏ గల్లీలోనో పార్కులోనో తటస్థపడి హఠాత్తుగా ప్రేమించుకోనూ లేదు.

అయితే, పెళ్ళికిముందు ఆమె బొమ్మను అతడు, అతడిబొమ్మను ఆమె చూసుకున్నారు. అంతే. ఆనక పెళ్ళి–

ఇపుడు "హనీమూన్"

కాని వారిద్దరూ ఒకరికోరకొకరు పుట్టినట్టున్నారు. వారిద్దరినీ గమనిస్తే, వారిప్రేమ కొన్ని జన్మల సాహచర్యంవల్ల ఇప్పటికి పక్వానికి వచ్చినట్టు అనిపిస్తుంది. ఆసంగతి వాళ్ళకి తెలుసునన్నంత దినువుగా వారున్నారు.

వారి వివాహమయి రెండు నెలలయింది. ఈరెండు నెలలుగా ఇద్దరు దేశద్రిమ్మరుల్లా తిరుగుతూనే ఉన్నారు. కోస్తాలో ఉన్న




మంచి పట్టణాలు చాలా చూశారు. చుట్టుపట్లనున్న అందమైన జాగాలన్నీ చూశారు. ఆ ప్రశాంతతలో ఆ ప్రకృతి సౌందర్యంలో వారు దివ్యత్వాన్ని చూశారు-ప్రమాదకరమైన ఎత్తయిన రాళ్లు ఎక్కి వెళ్ళి ఏకాంతంగా జలపాతాన్ని చూస్తూ ఆ హోరులో ఆ శక్తిలో ఏకమై అమరత్వాన్ని చూశారు. "ఇంకా ఎత్తుకి పదండి" అన్నదామె. అని, అతడి చేతికి తనచేయి ఊతగా ఇచ్చింది. అతడు కాదనలేదు. ఆమె అండగా వుంటే ఎవరెస్టునన్నా ఎక్కగల ధైర్యం పుట్టుకొచ్చింది. "ఇంత ఎత్తునుండి ఆ పాలి జలపాతంలోకి ఒక్క దూకు...మనమిద్దరం. ఎలా ఉంటుంది." "అంతకన్న కావల్సిందేముంది-నువ్వు నాతో కూడా వుండగా-" ఉక్కిరి బిక్కిరయేటట్టు ఆమె గలగలా నవ్వింది. అదీ ధోరణి. సముద్రపు ఒడ్డునపడి, మైళ్ళతరబడి నడిచిపోయేరు. ఎక్కడో ఏకాంతంగా ఓ కొబ్బరిచెట్టు క్రింద విశ్రాంతి. అక్కడ 'లంచి.' పచ్చిక బయళ్లలో సెలయేళ్ల శ్రుతులమధ్య, నీలాకాశాన్నీ, విమానాల్లా ఎగిరే రాబందుల్నీ చూస్తూ ఉండిపోయేవారు. అతడికి కవిత్వం పుట్టుకొచ్చేది. ఆమె ఆ కవిత్వంలో కరిగిపోయేది.

అప్పుడప్పుడు మూడోక్లాసు పెట్టెలో ప్రయాణం చేసేవారు. చవకబారు హోటళ్లలో తినేవారు. వారికి విచిత్రమైన అనుభవాలు కలిగేవి. అవి తలచుకుంటూ పగలబడి నవ్వేవారు. ఒకోసారి పస్తులుండేవారు. ప్లాస్కుల్లో కాఫీపోసుకుని, చేలని, చెట్లని ఆవుల్ని, పక్షుల్ని చూస్తూ, భయపెడుతూ, వాటివెంట పరుగెడుతూ, ఆ సంతోషం పట్టలేక ఏడుస్తూ రోజులు గడిపేరు.

ఇతడు ఈ లోకంలో లేడు. ఇద్దరూ లేరు, భూమిమీద. వీరిప్పుడు తక్కిన మనుషుల్లా ఉన్నారా? ఎలా వుంటారు? వీరికెక్కడ చూసినా ఆనందమే కనిపిస్తోంది. ప్రతిసన్నివేశంలోనూ హాస్యమే కనిపిస్తోంది. హాస్యమంటే, ఎగతాళిగా కాదు-భయంకరమూ, గొప్పవీ, విచారకరమైనవీ అని మనకనిపించే సన్నివేశాలన్నీ వారికి అతిసామాన్యంగా కనిపించేయి. అవి అంత సీరియస్ గా తీసుకునే వ్యక్తుల్ని చూస్తే వారికి నవ్వొచ్చేది. మనకి చిన్నవి, అతిసామాన్యమైనవి అయిన సంగతులు, వారికి బ్రహ్మాండమైనవనిపిస్తాయి.

ఒకసంగతి గమనించండి. ఓనాడు వారు జలపాతాన్ని చూసేందుకు వెళ్ళేరు. కొండ ఎక్కుతూ ఎక్కుతూ ఉండగా చిత్రమైన ఒక చెట్టుకి, అతివిచిత్రమైన పువ్వు కనిపించిందామెకి. అది గడ్డిజాతికి చెందిన చెట్టు. ఆ పువ్వు అంతే. అతిసామాన్య విషయం. కాని ఆమె ఆ పువ్వును చూసి ముగ్ధురాలయింది. మంత్రించిన మనిషిలా అక్కడే ఆ పువ్వును చూస్తూ చాలాసేపు ఉండిపోయింది. ఆ పువ్వుని వదలలేదు, తెంపలేదు ఆమె. ఇటువంటి వీరు, చంద్రమండలానికి రాకెట్టు వెళ్లిందంటే తేలిగ్గా నవ్వి, మరుక్షణం ఆ సంగతి మరిచిపోయేరు. వీరు ఈ లోకంలోని మనుష్యులే అనుకోనేందుకు ఏమాత్రం ఆస్కారం ఇవ్వలేదు.

వీరి ప్రణయం ఈ విధంగా పరిణమించింది. అతడంటే ఆమె కెక్కడలేని విశ్వాసమూ ఏర్పడింది. అతడు తనకై చేయలేనిది ఏదీ లేదని ఆమె నమ్మగలిగింది.

ఆమె ముఖం ఎప్పుడూ నవ్వుతూనే ఉండాలని, ఆ అమాయకత్వం ఎప్పుడూ ఆ కళ్ళలో అలానే ఉండాలని, ఏసందర్భంలోనూ ఆమె కనుబొమ్మలు ముడివడకుండా


ఇవి తెలుసుకొని మీరు సుఖపడండి.




సంసార జీవితం అనుభవించుచు కూడ, ఆపరేషను మందులు లేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకోవడానికి ప్రపంచంలో వివిధ దేశాలలో గల ప్రముఖ డాక్టర్లు, నవీనముగా కనుగొన్న, 21 మార్గాలు 'సంతానము' అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అవసరం లేనపుడు గర్భం రాకుండా చేసే మార్గాలు, అసలు సంతానమే లేనివారికి అందుకు కారణాలు, కలిగేమార్గాలు, సుఖప్రసవానికి గర్భిణీ స్త్రీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలను పుష్టిగా, ఆరోగ్యంగా, ఎక్కువ ఖర్చు లేకుండా పెంచే మార్గాలు. అవుసరమైనచోట్ల బొమ్మలతో సహా ఎ. ఎస్. మూర్తి, యం. ఎ. గారు 'సంతానం' అనే పుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సమస్యలను తీర్చగల అపూర్వ గ్రంథం వెల రు. 3.50 పోస్టుఖర్చులు ఉచితం. మీరు చదివి తీరవలసిన పుస్తకం ఇది క్రిందిచోటనే దొరుకును. మూర్తి & వినాయకం 83, పీటర్సురోడ్డు, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాస్తే మీకు కూడ ఒక పుస్తకం వెంటనే పోస్టుద్వారా పంపబడును.

SWASTKI

# ★ సరసము - విరసము ★

ఉండాలని అతడి ఆశయం.

*　　*　　*

వీళ్ళు అనేకమైన ఊళ్ళు తిరిగి, అనేక ప్రకృతిచిత్రాలు చూసి, చిత్రవిచిత్రమైన మనస్తత్వాలుగల వ్యక్తుల నెరుగ్గొంటూ ఈ మహాపట్నం వచ్చేరు. ఇది వారి ఆఖరు మజిలీ.

పెద్ద హోటల్లో బసపెట్టేరు. ఇక్కడ వారి కార్యక్రమం చాలా ఉంది. ఈ మహాపట్నంలో ఎన్నో చిత్రవిచిత్రమయినవన్నీ ఉన్నాయి. వింత వింత ఉద్యానవనాలు, పురాతనపు కట్టడాలు, శిల్పాలు, జంతుప్రదర్శనశాలలు, పురాతన వస్తుప్రదర్శనశాలలు, ఒక బ్రహ్మాండమయిన ఎగ్జిబిషను, ఇవన్నీ చూసేయాలి. ఇవేకాక, ఈ ఊరు, ఈ వీధులు, ఆకర్షణీయమైన బజార్లు, ఈ మనుష్యులు, వీరందర్నీ, వీటన్నింటినీ చూసేయాలి. ఆ దృశ్యాలని అనుభవించాలి. అన్నింటినీమించి, ఇదివరకు కని, విని, ఎరుగని చలనచిత్రం ఈ పట్నంలో నడుస్తోంది-ఆ అవకాశం జారవిడుచుకోకూడదు.

ఇంత కార్యక్రమం నెరవేర్చాలంటే మాటలా? కాని వారికి నియమిత కార్యక్రమం అంటూ ఒకటుందా? ఆ క్షణంలో ఏదితోస్తే అది ఆచరించడమే - ఈ పనిఅయింది, ఇంక ఏంచేద్దాం అని ఆలోచించవల్సినగతి వారికి పటలేదు. ఎన్నో చెయ్యవల్సిన పనులు వారి మనసులకు తడతాయి. ఇది ముందు, అది వెనుక అన్న భేదంలేకుండా, బయల్దేరేక పోతూ పోతూ అన్నీ చేసుకపోతారు. అలా చెయ్యడంలో పక్కనున్న చూడవల్సిన జాగాని మరిచి, ఎక్కడెక్కడికోవెళ్ళి, తిరిగి వెనక్కి రావడంకద్దు - కాని వారికి దూరాల లక్ష్యం ఏమీలేనట్లుంది-వారికి కావల్సింది తిరగటం ఒకరికొకరు ఉండగా, తక్కిన ప్రపంచమంతా వారి ఆనందంకోసం.

ఉదయం, 'జూ' చూసేరు - అక్కడే ఉదయమల్లా గడిపేరు - జంతువు లన్నింటినీ చూసేరు. ఖడ్గమృగాన్ని చూడగా ఆమెకు జాలివేసింది. 'అయ్యోపాపం!' అనిపించింది. చుట్టూ ఎత్తుగా ముళ్ళతీగెలుకట్టి, ఆ జాగాలో ఉంచేసుదాన్ని-ఆ జంతువులో కీవిలేదు. క్రూరత్వం అసలులేదు. అక్కడ పడిఉన్న ఎండుకర్రపుల్లల్ని నములోంది. ఎంత జాలిగొలిపేదృశ్యం! పులులు సరేసరి. బక్కచిక్కి ఉన్నాయి. ఒకోదానిముందు ఒకోమాంసపునట్ట పడేసేరు. ఒకగొడ్డునో, మనిషినో ఓసారితినేసే భోగికి ఇదేమూల? 'జూ బజెటు' పద్దులమీద ఆధారపడి ఉంటుంది వాటిభోగం ఇక్కడ. జంతువుల్ని చూడ్డంఅయింది. ఏనుగ ఎక్కి తిరిగేరు. కొంతసేపు బోటుషికారు ఇదంతా ఆమెకు కృత్రిమం అనిపించింది. పొందవల్సినంత ఆనందం ఆమె పొందలేకపోయింది. అచ్చులో చూసే పులులకీ, సింహాలకీ, తక్కిన జంతువులకీ, ఈజూలో ప్రాణంతో ఉండే ఈ జంతువులకీ అట్టేభేదం అగుపడలేదామెకు. వాటి అసలు జీవనవిధానం, వాటిప్రకృతి, వాటి గొప్పదనం, రీవి, క్రూరత్వం, ప్రేమ ఎవరికి ఏంతెలుస్తుంది? 'జూ'లో పర్యటన పూర్తయేసరికి మిట్ట మధ్యాహ్నమయింది.

"గార్డెన్సుకి పోదాం" అందామె-

"ఒపదు" అన్నాడతడు.

ఇద్దరూ ఓ'టాక్సీ'ఆపి ఎక్కేసేరు. దారిలో తిండిమాట జ్ఞాపకంవచ్చిందతడికి. కారుఆపించి, ఆపిల్సు, ద్రాక్షపళ్ళు, మోసంబీలు మొయ్యగలిగినవన్నీ కొని కారులో వేసేడు. ఆచేత్తోనే కొన్నిదోసిళ్ళమల్లెలు, గులాబీలు తెచ్చి ఆమె ఒడిలో పోసేడు. ఇవన్నీ ఏం జేస్తాం అనన్నా, ఆమె అడగలేదు.

గార్డెన్సులో ప్రశాంతంగానూ, చల్లగానూ ఉన్న చోటికి పోయేరు. అతడు పచ్చికలో విశ్రాంతిగా పడుకున్నాడు. ఆమె అతడి తల తన ఒడిలోకి తీసుకుని సాదరంగా అతడి కళ్ళలోకి చూస్తూ, కబుర్లు చెప్తోంది. వారి కబుర్లకి, సబబు, సందర్భం అర్థం వుండవు. వారి మనసుల్లోని ఆనందాన్నీ, తృప్తినీ వెలిబుచ్చే సాంకేతికమైన శబ్దం తప్ప అది భాషకాదు. ఆమె కబుర్లు అతడ్ని నిద్రపుచ్చాయి. ఆమె అతడి ముఖాన్ని తృప్తిగా చూస్తూ కూచుంది. అతడు వులికిపడిలేచేడు. "పాడునిద్ర! నిన్ను కూడా మరిచి నిద్రపోయానే" అన్నాడు. ఆమె పలువరుసంతా కనబడేటట్టు మనోహరంగా నవ్వింది. నవ్వి, అంది. "నే మిమ్మల్ని మరవలేనులెండి." ఒకటో, రెండో ముట్టుకుని ఆపళ్ళని అలానే వదిలిపెట్టేరు. వారికి ఆకలి దప్పులంటూ వున్నాయా? వుంటే వుండవచ్చు. కాని వారికి సమయం ఏదీ? అతని చేతులని తన చేతుల్లోకి తీసుకుని, వేళ్ళతో రాస్తూ, ఆమె శూన్యంలోకి చూస్తూ వుండిపోతుంది. వారి మధ్యని మాటలు వుండవు. అతడామె కళ్ళకేసి చూస్తూ వుండిపోతాడు. లేదా ఆమె తలను తన ఒడిలోకి తీసుకుని, ఆమె ముంగురులు సవరిస్తూ, వేళ్ళకి చుట్టుకుంటూ, అప్పుడప్పుడు ఒకో పదం మాటాడుతూ వుండిపోతారు. ఆక్షణాలలో వారికి శారీరక వాంఛలుండవు. మరే కోరికలూ వుండవు. వాటికి అతీతులయిపోతారు. చాలాసేపు అలా గడిచింది.

"ఇక పోదాము" అతడు.

"ఎక్కడికి?"

"చెప్పు."

"మీరే చెప్పండి."

"బసకి పోదాం—స్నానంచేసి, బట్టలు మార్చుకొని, మార్కెటు చూదాం...ఆనక 'పిక్చరు'"

"మార్కెట్లో చూసేదేముంది?" నాకు ఏమీవద్దు."

"అసలు నిజమైన ఆనందం చూడడంలోనే వుందిలే. వింత వింత అందమైన వస్తువులతో రకరకాల షాపులు అటుచూస్తో పోతూ వుంటే సరదాగానే కాలం గడుస్తుంది." ఆమె అతడికళ్ళలోకి ఆరాధనగా చూసింది.

వెళ్ళిపోతున్న వారి వేపు ఆ పువ్వులు దీనంగా చూసేయి.

*　　*　　*

వారు మార్కెటు కని బయల్దేరేరు. కాని టాక్సీవల్ల ప్రయోజనం లేకపోయింది. కాస్త దూరం వెళ్ళగానే ఆమెకక్కడి షాపులు చూడాలని బుద్ధి పుట్టింది. అక్కడే బట్టల షాపులు, ఫాన్సీ గూడ్సు షాపులు చూసేరు. అతడామెను కావల్సినవి తీసుకోమని ప్రాధేయపడ్డాడు. కాని ఆమె వింటేనా? ఒక చిత్రమైన మానసిక స్థితిలో వుండగా మనిషికి ఏ కోరికలూ వుండవు. ఇప్పుడామె ఆస్థితిలోనే వున్నది.

ఆనక ఓ బొమ్మల దుకాణానికి వెళ్ళేరు. పట్టాలమీద పోయే రైళ్ళు, కార్లుతలలూపుతూ తిరిగే మనుషుల జంతువులబొమ్మలూ, ఇంకా చిత్రవిచిత్రమైనవీ చూసేరు.

"ఇవన్నీ కావాలా?"

"నాకెందుకూ?"

"కాలక్షేపానికి."

"మీ నోటుపుస్తకం, కలం ఇవ్వండి". అతడిచ్చేడు, ఎందుకోనన్న కుతూహలం అయినా లేకుండా. దానిమీద ఆమె ఏదో రాసి చూపింది. అతడు ఫకాలున నవ్వేడు. ఆమె మాత్రం ఊరుకోగలదా? వారి నవ్వులతో అక్కడవున్న నిర్జీవమైన ముఖాలన్నీ వికసించేయి. ఈ ఇబ్బంది కల్గించినందుకనా


## అసాధారణ చికిత్స

అకలు వదలుకొన్న కుష్ఠ రోగులకు ఆరు వారాలు అసాధారణచికిత్స అకలు రేకెత్తించును. మొండి చర్మ వ్యాధులకు కూడా చికిత్స చేయబడును.

వెంటనే సంహా తీసికోండి:

### అశోక్ స్కిన్ క్లినిక్

1/200, టంకసాల వీధి.

(రాముని గుడిదగ్గర) మద్రాసు-1.

శని ఆదివారాల్లో మాత్రం పనిచేయును

ఏదైనా కొనాలన్నట్టు అతడు రాధాకృష్ణుల జంట దంతపు విగ్రహం తీసి 'ఇది నాది' అన్నాడతడు. "ఏంచేస్తారు?" అన్నదామె. "సీతా! ఇది సాంకేతికం..." ఆమె చెవిలో గొణిగాడు. ఆమె అతడి కళ్లలోకి చూసి—బరువెక్కిన రెప్పలతో, దృష్టి నేలవైపు మరల్చుకుంది.

అక్కడి కదయింది. షేవ్ కౌంటర్ మీదికి వచ్చేసరికి ఓబస్సు వారి ముందే ఆగింది. అందులో వెళ్ళివెళ్ళి పెద్దపెద్దషాపులు ఉన్నచోట దిగిపోయేరు. అది పెద్ద మార్కెటు.

ఓబట్టల దుకాణానికి వెళ్ళేరు. ఇక్కడి అమ్మకపు ముర్రాడు అసాధ్యుడు. దయ అంటే ఎరగడు. లోనికివచ్చే 'కస్టమర్స్‌ని' ఊరికేపోనిచ్చేపద్ధతి ఇతడిదగ్గర లేదు. వారు రావడమే తడవు. వారికేదో అడిగేసి, వారిముందు ఇంచుమించుమన దేశంలోతయారయే రకాల బట్టలన్నీ పరిచేడు. కొంతసేపు ఇవీఅవీ చూసేరు. అతడామెను ఏంకావాల్సినా తీసుకోమన్నాడు. ఆమెఏమాత్రమూ చలించలేదు. పాపం అతడు ఇబ్బందిలో పడ్డాడు. ఇంతగడబిడా జరిగాక ఉత్త చేతుల్తో ఎలా వెళ్ళడమో అతడికి తెలిసింది కాదు. ఆమె వద్దంటున్నా వినక, రెండు 'బాజీ పీసెస్' తీసుకున్నాడు. ఎలా అయితే నేం బయటపడ్డారు.

బయట ఆమెకో దృశ్యం ఎదురైంది. చింపిరితల, మాసినచీర, జాలిగొలిపే చూపులతో ఒక మధ్యవయస్కురాలు. ఆమె నానుకుని ఒంటిపై సరైనబట్టలైనా లేని 12 ఏళ్ళ అమ్మాయి. వారు ఈమెను ఏమీ యాచించలేదు. ఆ కళ్లతో దీనంగాచూస్తూ నిల్చున్నారు. ఆమె మరో ఆలోచన లేకుండా టక్కుని తనచేతనున్న బట్టలు చింపిరితలదాని చేతుల్లో ఉంచేసింది. ఇష్టంలేకుండా మోసే బరువు తప్పించుకున్నట్టు నిట్టూర్చి, అతడివేపు కొంటెగా చూసింది. అతడు పకపకా నవ్వేడు. "అన్నా! పెంకెతనం" అన్నట్టు కళ్ళు పెట్టిందామె. విలువైన బట్టలు పుచ్చుకుని ఆ చింపిరితలది ఏచిక్కుల నెదుర్కొంటుందో అయినా వారికి పట్టలేదు.

షాపులన్నీ తిరిగేసరికి సూర్యాస్తమయ సమయం అయింది.

"సీతా! మనకి పిల్లలు [illegible]" జ్ఞాపకం చేసేడతడు.

'సరేనండి-' అన్నదామె.

వారు కొన్నిగజాలదూరం నడిచి టాక్సీ కోసమని నిల్చున్నారు. పోయేకార్లని, వాటిలోని మనుష్యులని చూస్తూ ఆమె ఆలోచిస్తున్నది. ఇంతసేపూ ఏదో ఆమెకు తెలియకుండా ఆమెకళ్లను ఆకర్షిస్తోంది. ఎన్నింటినో చూస్తుండడంవల్ల ఆమె నా



# ★ సరసము - విరసము ★

ర్తింప ప్రయత్నించేదేదో ఆమెకు స్ఫురించలేదు.

ఒక ఖాళీటాక్సీ తాపీగా ఎదురునుండి వస్తోంది. అతడు ఆ ప్రయత్నంలో ఉండగా ఆమె అంది. "పదండి – ఆ షాపు కూడా చూసిపోదాం". వారిఎదురుగా కళ్ళు మిరుమిట్లుగొలిపే దీపాలతోఉంది ఆ షాపు.

అదొక నగలదుకాణం. సువిశాలమైనది ఆ దీపాలకాంతిలో మెరిసిపోతూ అద్దాల బీరువాలవెనుక విలువైనఆభరణాలూ, వాటినీ, ఆకాంతినీ ప్రతిఫలింపచేస్తూ పెద్దనిలువుటద్దాలు.

రోడ్డుదాటి షాపుకి ఇద్దరూ వెళ్ళేరు. షాపులో ప్రస్తుతం ఓ పదిమంది ఉన్నారు కస్టమర్సు. అందులో కొందరు చూసిపోదామని వచ్చినవారు. ఇద్దరుయువతులు. వారి ముందు, కౌంటర్ మీద ఒకవరసనిఉన్నాయి చెవుల అలంకారాలు. ఆ వస్తువులని ఒక్కొక్కటే చూస్తూ ధరలనడుగుతున్నవారికి వినయంగా సమాధానమిస్తున్నాడొక యువకుడు. అతడికళ్ళతళుకులలో కాస్తంత వినోదంకూడా ఉట్టిపడుతోంది. ఓ ముసలామె, పూజ్యురాలైన ఆమెభర్త ఓ పెద్దవెండి చెంబు, మరో పెద్ద వెండిపళ్ళెం తూకం వేయిస్తున్నారు. కొందరూరికే అద్దాలవెనుకనున్న వస్తువులని ఒకొక్కటే చూస్తూ కాలంగడుపుతున్నారు. వారికి వీరిద్దరూ తోడయ్యారు.

వీరు అడుగుపెడుతూనే యజమానిని ఆకర్షించేరు. యజమానినేకాదు. అక్కడున్న ఆ బాలగోపాలాన్నీ ఆకర్షించేరు. అందులో ఆశ్చర్యపడవల్సింది ఏమీ లేదు. అందుకువీరు ఇసుమంతయినా చలించలేదు. అందులోనూ ఏమీ ఆశ్చర్యపోవల్సింది లేదు. వీరు వారి లోకంలో లేరు. అదే దానికి జవాబు.

యజమాని,భృత్యబృందంలో ఒకడికి కళ్ళతోనే సందేశాన్ని అందచేసేడు. ఆ భృత్యుడు వీరిని హృదయపూర్వకంగా ఆహ్వానించేడు, ప్రశ్నార్థకంగాచూస్తూ. ఆమెతన ఉద్దేశాన్ని రహస్యంగా ఉంచుకోలేదు.

"ఊరికేచూసి పోదామని వచ్చేం" అన్నదామె. దానికి ఆ యువకుడు (సేల్స్‌మన్) ఏమీ నిరాశచెందలేదు. వారు బీరువాలలోని వస్తువులని చూడడం ఆరంభించేరు. ఆ యువకుడు వారిని వెన్నంటే ఉన్నాడు. ఇంత జరిగాక అందరూ తమ తమ పనులలో నిమగ్నులయ్యారు.

చూస్తూ, చూస్తూ అతడు అది బావుంది, ఇది బావుంది అంటున్నాడు. ఆమె ఏమీ అనక చూస్తోంది.

"ఆ నీలపుపొడి ఉంగరం నీ వ్రేలికి ఎంతో..." అతడింకా వాక్యం పూర్తి చేయనేలేదు. ఆ యువకుడు జర్రున బీరువా అద్దం ఒక్క ఊపున ప్రక్కకు లాగి ఓ పాతికరకాల ఉంగరాలు ఉంచేసేడు, కౌంటర్ మీద. ఆమె అన్నీ చూసింది.

"తమకేదీ నచ్చలేదా?" సవినయంగా ప్రశ్నించాడు యువకుడు.

"ఆ నీలం పొడి వితీకుకో సీతా..." అన్నాడతడు.

"నాకేవీవద్దు. చూదామనేగా మనం వచ్చింది" అన్నదామె ముక్తసరిగా.

యువకుడు కించిత్తయినా కించపడలేదు. నింపాదిగా అవన్నీ తిరిగి వాటి స్థానాల్లో వసేసి, బీరువామూసి వెంటబడ్డాడు.

వారు అన్నీ చూసేరు - చెవుల అలంకారాలు, రకరకాల గాజులూ, లాకెట్లు, హారాలు, అన్నీ - అతడన్నింటినీ మెచ్చుకున్నాడు. ఆ యువకుడు, ఇతడు మెచ్చుకున్నవాటికి మరి ఇన్ని కలిపి కౌంటర్ మీద పెట్టేడు. ఆమె వాటిని చూసింది. తిరిగి అవి బీరువాలలోకి వెళ్ళేయి. ఇప్పుడు యువకుడి ముఖంలో నిరాశ తాండవించింది. ఇటువంటి పరాజయం అతడెప్పుడూ పొందలేదు. ఊరికే చూసి పోదాం అని వచ్చి, అతని పర్యవేక్షణ క్రిందకి వచ్చి, ఊరికే పోయినవారు లేరు. షాపు యజమాని అలా వింతగా చూస్తూ ఉండిపోయేడు పాపం.

"ఇది చూడ్డమయింది - ఇక పోదామా" అన్నాడు ఆమె భర్త.

"పోదాం" శ్రుతి కలిపిందామె.

వారు షాపు యజమానిదగ్గర శెలవు పుచ్చుకున్నారు. పోబోతున్నారు. ఇంతలో వెనుకనుండి "ఆగండి!" అన్న కేక వినిపించింది. వారిద్దరూ ఉలికిపడి వెనుదిరిగి చూసేరు. ఆ యువకుడు దీనంగా వారి వైపు చూస్తూ "ఇదికూడా చూసి వెళ్ళండి" అన్నాడు.

వారు తిరిగి వెనుకకు వెళ్లడం తప్పలేదు. ఒక అందమైన 8″ × 6″ × 1″ పెట్టె కౌంటర్ మీదనుంచి, వారికోసం నిరీక్షిస్తున్నాడతడు. వారు కౌంటర్ దగ్గరకు వెళ్ళగానే అది తెరిచి, వారి ముందుప

(47–వ పేజీ చూడండి)


సొగసైన ముఖము



సొగసైన ముఖము పొందుట సుకృతం. ఆ స్వాభావిక సౌందర్యాన్ని మరింత మెరుగు పెట్టునవి—

"రాజా స్నో"
"రాజా టాల్కం పౌడర్"

టాల్కం పౌడర్




Use RAJA KASTURI SOAP for luxury Bath
RAJA BAR SOAP for easy washing
MFRS: MANYAM & CO., BANGALORE-3
GP

# సరసము-విరసము ★ (10-వ పేజీ తరువాయి)

తోశాడు. నిర్లక్ష్యంగా షాపులోని చాలామంది అదేమో చూసేందుకు ముందుకువచ్చేరు. ఆ విద్యుద్దీపాల కాంతిలో వారికళ్ళు ఆ వస్తువనిచూసి, మిరుమిట్లు గొందాయి.

ఖరీదైనరాళ్లు పొదగబడిన కంఠహారం అది. ఆరాళ్ళు, వాటి సహజమైన రంగులలో, ఆదీపాలకాంతిలో దేదీప్యమానంగా వెలిగిపోతున్నాయి.

హారంయొక్క కూర్పుచూడ బహు ముచ్చటగావుంది. అతి నేర్పుతో కూడిన, సున్నితమైనపనివాడితనం. ఇక దానిసొంపు సర్వ నాగరికంగా వుంది.

అందరూ వుత్సాహంగా పరిశీలించారు హారాన్ని.

ఆమె హారంకేసి దీక్షగా చూసింది. హారాన్ని చేతుల్లోకి తీసుకుని మైకంకమ్మినట్లు వుండిపోయింది కొంతసేపు. ఇలా కొంత సేపు గడిచాక తలఎత్తి అతడికళ్లలోకి చూసింది. తళుక్కున ఆమె ముఖాన హాసం వెలిసింది. మంత్ర ముగ్ధుణ్ణి చేసేంత అందంగా వుంది ఆముఖం.

"ఇది కావాలి" అన్నదామె అస్పష్టంగా స్పష్టంగా. అని తిరిగి హారంకేసి, దృష్టి మరల్చుకుంది.

ఆగండి అన్న యువకుడి ముఖం విజయ గర్వంతో వికసించింది. తెరుచుకుని వుండి పోయిన షాపు యజమాని నోరు మూతబడి పోయింది. అతను తక్కినపనులు చూసుకో సాగాడు.

"ఓ! తీసుకో! అనబోయిన ఆమె భర్త నోరు ఆమాటలనలేదు. అతడు ప్రశ్నార్థకంగా యువకుడికళ్లలోకి చూశాడు.

ఆ యువకుడు జవాబుగా ఆ పెట్టె ముఖమలు మడతలలో దాగివున్న ఒక అచ్చు కార్డుముక్కని చూపించేడు.

ఆ కార్డు చూశాక పై ప్రేక్షకులు అకస్మాత్తుగా పలాయనం చిత్తగించేరు.

అతడు కార్డుని చూశాడు. ఆమెకేసి చూశాడు. ఆమె ఇవేమీ గమనించే స్థితిలో లేదు. ఆమె హారంకేసే మంత్రముగ్ధలా చూస్తోంది. యువకుడు ఇద్దరి వేపూ ఇప్పుడు వినోదంగా చూస్తున్నాడు.

ఆమె తనవేపు చూస్తుందేమోనన్న ఆశ పెట్టుకుని భర్త కొంత సేపలా ఉన్నాడు. ఆమె ఆ సూచనలేమీ చెయ్యలేదు.

"సీతా!" లాలనగా పిలిచాడతడు.

"ఊ" అంటూ, తలెత్తి అతడి కళ్లలోకి ప్రాధేయ పూర్వకంగా చూసింది.

"చూడు సీతా! మనం ఇంకొన్ని షాపులు చూసి, రేపు మళ్లా తీరుబాటుగా వద్దాం" అన్నాడతడు.

"నా కిది కావాలి" అందామె మళ్లా, అతడివేపు దీనంగా చూస్తూ.

"అలాగే తీసుకుందాం...ఇంకా ఎన్నో షాపులున్నాయి...ఇంతకన్న మంచివి వుండవచ్చు..."

షాపుకుర్రాడు, ఇంక ఊరుకుంటే లాభం లేదని దఖలు పుచ్చుకున్నాడు. "అమ్మా! ఇటువంటి హారం...ఈ ఖరీదుకి మరింకే షాపులో దొరికినా, నేను వంద రూపాయలు ముదరా యిస్తాను తెలా!..." అన్నాడు ధీమాగా.

అతడు యువకుడికేసి విసుగ్గా చూసి, తనదృష్టి ఆమెకేసి తిప్పుకున్నాడు.

"తీసుకోరూ..?" అన్నదామె హృదయం ద్రవించేలా.

అతడు చాలా ఇబ్బందిలో పడిపోయేడు. అప్పటికే షాపులోని చూపరులు, తమకా విపత్తు తప్పిందన్న ధీమాతో, వారి పరిశీలక దృక్కులు, వీరిమీద కేంద్రీకరిస్తున్నారు, కుతూహలం కొద్దీ.

అతడామె భుజం మీద చెయ్యివేసి, ఆమెకు తనలో నమ్మకం కుదిరేంగుకులా కాస్త కుదిపి, చిన్న గొంతుతో అన్నాడు ప్రాధేయ పూర్వకంగా—

"పిక్చరుకి వేళయింది...పద సీతా..."


వెల తక్కువలో! విలువైన పుస్తకం!

నేడే ఒక పుస్తకం కొనండి

పదిలక్షలయేండ్లనాటి వింతమానవులు



వారి
విచిత్రజీవితం
వినోదాలు
వేడుకలు
ఆటపాటలు
అలవాట్లు
ఆశ్చర్యంలో
ముంచివేస్తాయి.

రూ. 2-00

దక్షిణభాషా పుస్తక సంస్థ ఆదరంతో ప్రకటితం

మీ మామూలుబుక్ షాపులో
కొనండి
లేదా మాకు వ్రాయండి.

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాదు



రోజంతా శుభ్రముగా నుండుటకు

ఆకర్షణీయమైన సువాసన, బహు మెత్తని పొడి-మరే టాయిలెట్ పౌడరులోనూ లేనట్టి-చమట దుర్గంధమును, చర్మవ్యాధులను గలిగించు క్రిములను నిర్మూలించే లోకప్రసిద్ధమైన జి-11* నీటిని గలిగియున్నప్పటికి గోద్రెజ్ టాయిలెట్ పౌడరు ఎక్కువ ఖరీదేమీ లేదు.

ఉక్కపోతనుండి నిండైన శీఘ్ర విముక్తి గలిగించి చమటవల్ల చర్మము రేగుటను పోగొట్టును... ఇది శిశువులకు వరప్రసాదము!

గోద్రెజ్

టాయిలెట్ పౌడరు

దుర్గంధమును పోగొట్టును
సురక్షితమైనది • సువాసన
గలది • శమనకరమైనది

సంపూర్ణ రక్షణకు సింథాల్ తో స్నానముచేసిన పిదప వాడండి

(* పేటెంట్ హెగ్జాక్లోరోఫిన్ యు. ఎస్. ఏ.)



గోద్రెజ్ శ్రేష్ఠమైన సబ్బులను ఇతర టాయిలెట్రీలను తయారుచేయును

దాగలేని కన్నీ చెప్తా...నన్నర్థం చేసుకో సీతా..."

ఈ మాటలువిన్న ఆమె ప్రవర్తన ఆశ్చర్యజనకమైనది.

తన చెవులను, కళ్ళను తాను నమ్మలేనట్టు ఏదో ఒక వింత, భయంకర వ్యక్తిని కాని, దృశ్యాన్ని కాని అనుకోకుండా చూసినప్పుడు మనుష్యులు ఎలా కొయ్యబారిపోతారో, ఆ విధంగా కళ్ళప్పగించి అతడి ముఖానికేసి చూస్తూఉండిపోయింది. కొన్ని సెకండ్లలా చూసి ఆమె తల వంచుకుంది. తల వంచుకుని నేలని చూస్తూ ఉండిపోయింది.

అతడిముఖం, నేరం చేశాక అందరి ముందు నిల్చున్న దోషి ముఖంలా మార్పు చెందింది. కాని అతడు వెంటనే సర్దుకుని, హారపు పెట్టెమూసి తన చేతిలోకి తీసుకున్నాడు.

యువకుడు, ఓ పెద్ద బరువు తగ్గినట్టు నిట్టూర్చాడు. ప్రేక్షకులంతా, నాటకం అయిపోయినట్టుగా ఎక్కడి వారక్కడికి జారుకున్నారు.

ఆమెమాత్రం తలఎత్తలేదు. నాక ప్రపంచంనుండి, తను ఉంటున్నానని అనుకుంటున్న స్వర్గాన్నుంచి, బలవంతాన ఈ భూమిమీదకి విరసబడి, ఇక్కడి పరిస్థితుల నెదుర్కోలేక ఉక్కిరిబిక్కిరయే వ్యక్తిలా ఆమె ఉంది.

వారు షాపునుండి బయటపడ్డారు. ఇద్దరూ టాక్సీ ఎక్కారు.

అతడు మామూలుకన్న ఎక్కువ ఉత్సాహం కనపరుస్తూ "సిక్సరుకి వెడదాము... సీతా!" అన్నాడు. కాని, ఆ ఉత్సాహం ఎంతో ప్రయత్నంమీద తెచ్చిపెట్టుకున్నదని తెల్సిపోతోంది.

ఆమె, "మీ ఇష్టం" అంది నీరసంగా.

టాక్సీ పోతోంది. ఇద్దరికీ ఏమీ మాటాడుకునేందుకి సరైన మాటలు రావటంలేదు. అతడు పెట్టెతెరిచి, హారంతీసి, దానిని ఆమె మెడకు అలంకరించేడు. ఆమె పేలవంగా చిరునవ్వు నవ్వింది.

మెడలోని హారం ఆమెకు నిప్పుల తోరణంలా వుంది. ఆమె ఆ వేడికి తట్టుకోలేక, ఓపిరాడక బాధపడుతోంది. తన కోరిక తీరింది. కాని ఎంత ప్రయత్నించినా తనకు ఆనందం కలగటంలేదు. ఎందుకో ఆమెకే తెలియదు సరిగ్గా.

టాక్సీ సినిమాహాలుముందు ఆగింది. అతడు ఆప్యాయంగా ఆమె చేతిని తన చేతులోకి తీసుకుని దింపేడు.

ఇద్దరూ డ్రెస్ సర్కిల్‌లో కూచున్నారు. సినిమా ఆరంభమయిపోయింది.

"సీతా!" అంటూ ఆమెచేతిని తనచేతిలోకి తీసుకున్నాడు అతడు. మరేమీ ఇద్దరూ మాటాడుకోలేదు. సినిమా సాగిపోతోంది. ఎయిర్ కండిషన్డ్ హాల్లో అతనికి చెమటలు పోస్తున్నాయి. ఇద్దరి చేతులూ వారికి తెలియకుండానే విడిపడ్డాయి.

ఎందుకిలా అయిపోయిందో ఆమె కర్థం కావటంలేదు. అతడిపై ప్రేమ ఏమాత్రమూ తగ్గలేదు. కాని తమ ఇద్దరికీ సంబంధించిన అమూల్యమైన దేదో తమకిక లేకుండాపోయింది...ఆమె విసుపోతోంది. అది తమకింక లభ్యంకాదు— తను కలకీ, నిజానికీ మధ్యస్థితిలో ఈ రెండునెలలూ గడిపింది...అది స్వర్గతుల్యమైన అవస్థ... అదే కావాలి తనకు...కాని ఒక్క 'షాక్'లో తను ఈ వాస్తవిక ప్రపంచంలో పడ్డది...ఆమెకేమీ కారణం తెలియడందు.. ఆమె ఇంక భరించలేక మెళ్ళోని హారంతీసి అతడికందించింది. అత డాశ్చర్యపోలేదు. హారాన్ని మౌనంగా అందుకుని పెట్టెలో ఉంచేడు.

"నాకు బాగోలేదు...పోదాం పదండి" అన్నదామె, కన్నీ రాపుకుంటూ—

అతడి గొంతుకూడా దుఃఖపూరితమయింది.

"పద" అన్నాడతడు గద్గదస్వరంతో.

ఇద్దరూ హాలువదిలివెళ్ళేరు. ఇది వారి ఆఖరి మజిలీ—

వారు కూర్చుండిన కుర్చీలు కలిసేవుంటె, కుర్చీల చేతులమీద వారు వదిలివెళ్ళిన రాధాకృష్ణులు, అంతకుముందులోకి ఎగిరిపో[illegible] ★




రెమి పోట్ల నాటకం— ప్రతి శుక్రవారం రేడియో సిలోన్—41.72 మీటర్ల మీద సా॥ 6-30 నుండి 6-45 వరకు [illegible] వినండి.